నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
సోమవారం 17 మార్చి 2025 : పేజీలు 8

# నేటి నుంచి పది పరీక్షలు

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డీఈవో

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రేపటి నుండి జరగబోవు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాది, కారి డా. యస్ షంషుద్దీన్, అసిస్టెంట్ డైరెక్టరు పి. మునీర్ ఖాన్‌లు నగరంలో పలు పాఠశాలలను నగర పాలక ఉన్నత పాఠశాల, గాంధీ నగర్, నాగార్జున మోడల్ స్కూల్, మారుతి నగర్‌తో

వార్త 2పేజీలో



# ఎండీయూ మాటున.. దోపిడీ



- వాహనాలు తిప్పకుండానే మెయింటెనెన్స్ ఛార్జీలు స్వాహా
- నెలకు రూ.18వేలు బహిరంగ దోపిడీ
- మామూళ్ళ గంతలు కట్టుకున్న అధికారులు
- సగం ఎండీయూ వాహనాలు మూలకు
- అయినా గుట్టుగా బిల్లుల చెల్లింపులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

వార్త 2పేజీలో

ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత నాలుగు నెలల క్రితమే ఆ దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టింది. రేషన్ దుకాణాల పునర్విభజన చేసి పాత విధానాన్ని కొనసాగించాలని సంకల్పించింది. కానీ జాప్యం జరుగుతోంది. వెనకడుగు వేసింది. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న ఎండీయూ వాహనాల మాటున బహిరంగ దోపిడీ జరుగుతోంది. ప్రభుత్వ ధనాన్ని యథేచ్ఛగా దోచేస్తున్నారు. వాహనాలను తిప్పకుండానే ప్రభుత్వం ఇచ్చే ట్రాన్స్‌పోర్టు, మెయింటెనెన్స్ ఛార్జీలను స్వాహా చేస్తున్నారు. ఎండీయూ వాహనాల నిర్వాహకులతో మండల స్థాయి అధికారులు కుమ్మక్కై నెలనెల ప్రతి వాహనంపై రూ.18వేలను గుట్టుగా మేసేస్తున్నారు. తద్వారా నెలకు జిల్లాలో రూ.20 నుంచి 30 లక్షల మేర ప్రభుత్వ సొమ్ము పక్కదారి పడుతున్నట్లు సమాచారం.

# భానుడు భగ భగ



**జిల్లాలో 41 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

- ఖాజీపేట, తొండూరులో అత్యధికంగా 41.8 డిగ్రీలు
- 10 మండలాల్లో 40 డిగ్రీలకుపై నమోదు
- మరో రెండు రోజులు ఇదే పరిస్థితి
- గత రికార్డును ఈ యేడు అధిగమించే అవకాశం..!

2లో

# అసెంబ్లీ సమావేశాలకు రాకపోతే జగన్ రాజీనామా చేయాలి

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



వార్త 8పేజీలో

# నిరాశలో పత్తి, శనగ రైతులు..



**పంటలు నష్టపోయిన మంజూరు కానీ బీమా**

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** సాగు చేసిన పంటలకు పకృతి కరుణించక వర్షాభావ పరిస్థితిలు వెంటాడినప్పుడు రైతులు భారీగా నష్టపోవాల్సి వస్తుంది ఆ పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఇన్ ఫుట్ట్ సబ్సిడీ పంటల బీమా మంజూరు చేస్తే తప్ప రైతులు గట్టు ఎక్కి పరిస్థితులు ఉండవు గత2023-24 ఏడాది ఖరీఫ్ రబీసీజన్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి సాగు చేసిన పత్తి శనగ పంటలు ఎండిపోయాయి చాలా మంది రైతులు అప్పటి రబీ సీజన్లో వర్షాలు లేక పంట పొలాలను బీడుగా ఉంచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది మామూలుగా వాతావరణం వర్షాలు అన్ని సక్రమంగా అనుకూలిస్తే పంట సాగు కోసం పెట్టినపెట్టుబడులు మినహాయిస్తే రైతుల చేతికి చిల్లిగవ్వ రానిపరిస్థితి అలాంటి తరుణంలో వర్షాలు లేక పంటలు ఎండిపోయి పొలాలను బీడుగా ఉంచుకుంటే ఆ పరిస్థితిలు రైతాంగాన్ని తీవ్రంగా కుదిపేస్తాయి. గత ప్రభుత్వం పంటల బీమా ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ఈ క్రాప్ నమోదు ద్వారా జీరో పంటల బీమా అమలు చేస్తామని తెలపడం జరిగింది. 2023-24 ఖరీఫ్ రబీలో పత్తి శనగ పంటలు సాగుచేసి రైతులు తీవ్రంగా నష్టపోయిన పంటల బీమా మంజూరు కాలేదు పత్తి ఎకరాకు 2 నుంచి 3 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది మామూలుగా ఎకరాకు 14 నుంచి 16క్వింటాళ్ల వరకు ఈ పంట సాగులో దిగుబడులు వస్తాయి అదే విధంగా రబీ పంట సాగులో ఎకరాకు క్వింటాలోపు నుంచి రెండు క్వింటాల వరకు దిగుబడులు వచ్చాయి మామూలుగా ఎకరాకు 7 నుంచి 9 క్వింటాళ్ల వరకు రైతులు దిగుబడులు సాధిస్తారు అప్పట్లో వ్యవసాయ అధికారుల గణాంకాల మేరకు రాజుపాళెం మండలంలో రబీలో12185 ఎకరాల్లో శనగ పంట సాగు అయింది జిల్లాలో శనగ పంట సాగులో పెద్దముడియం మండలం తర్వాత రెండో స్థానంలో

మిగతా 2పేజీలో

# నేటి నుంచి పది పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)



పాటు పలు పాఠశాలలను తనిఖీ చేశారు.

పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి :

పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఇన్విజిలేటర్ల నియామకం పూర్తయ్యిం ది. ప్రశ్నపత్రాలను మం డల కేంద్రాల్లోని ఆయా పోలీసు స్టేషన్లకు చేరవే శాం. విద్యార్థులు హాల్టికెట్, పెన్ తప్పని సరిగా తెచ్చుకోవాలి. నిర్ణయ సమయానికంటే ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్ పేర్కొన్నారు.

# నిరాశలో పత్తి శనగ రైతులు...

(మొదటి పేజీ తరువాయి)

రాజుపాళెం మండలం నిలుస్తుంది ఈ పంట సాగులోరబీ రైతులు ముందుగా రసాయనిక ఎరువులువిత్తుకొని ఆ తర్వాత పదునైన వర్షానికి శనగ పంటను సాగు చేస్తారు చాలామంది రైతులు రసాయనిక ఎరువులు విత్తి పంట పొలాలను బీడుగా ఉంచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది పంట కోత నుర్పిలక అయ్యే ఖర్చులు కూడారాని పరిస్థితి అప్పట్లో ఏర్పడిం ది పత్తి పంట సాగులో కూడా కూలీలు ఖర్చులు కూడా రాని పరిస్థితి వచ్చింది జీరో పంటల భీమా నమోదులో భీమా కంపెనీలకు రైతుల,రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటా చెల్లించ కపోవడంతో పంటల బీమా పరిహారం మంజూరు కాలేదని తెలుస్తోంది ఇప్పటి రాష్ట్ర ప్రభు త్వం జీరో పంటల బీమా నమోదు కాకుండా ప్రధానమంత్రి ఫసల బీమా ద్వారా పంటలకు భీమ సౌకర్యం కల్పించింది గత ఏడాది రబీ2024-25లో శనగ పంటకు పెద్ద ఎత్తున రైతులు ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి ఫసల భీమాలో నమోదు చేసుకున్నారు గత2023-24 ఏడాది ఖరీఫ్ రబీ పంటలకు పంటల బీమా మంజూరు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ కార్యదర్శికి వినిసిపత్రం అందజేశారు ఇప్పటికైనా రైతాంగం ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని గత పంటల బీమా కు సంబంధించి రైతుల,,రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటాను బీమా కంపెనీలకు చెల్లించి రైతులకు పంట నష్టపరిహారం అందజేయాలని ఈ ప్రాంత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు

## అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణా లబ్బిదారుల కొరకు అదనపు నిధులు మంజూరు

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్ : పిఎంఏవై 1.0 మన ఇల్లు- మన గౌరవం (పేదలందరికీ ఇల్లు) పథకంలో ఇల్లు మంజూరై అసంపూర్తిగా నిర్మాణాలు కలిగి ఉన్న లబ్ధిదారులకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వం అందించే లక్షా ఎనభై వేలకు అదనంగా ఎస్సీలకు 50,000, ఎస్టిలకు 75000, నేతన్నలకు 50,000 అదనంగా మంజూరు చేయాలని నిర్ణయించారని మున్సిపల్ కమిషనర్ సింహారెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని పైన తెలిపిన నేతన్నలు, ఎస్సీ మరియు ఎస్టీ లబ్ధిదారులు వివిధ దశలలో నిలిచిపోయిన ఇంటి నిర్మాణాలు తొందరగా పూర్తి చేసుకొనుటకు సచివాలయం నందు గల అమెనిటీస్ సెక్రెటరీ ద్వారా తక్షణమే జియోట్యాగ్ ద్వారా మీ గృహ నిర్మాణ స్టేజ్ అప్డేట్ చేయించుకోవడం వలన స్టేజి వైజ్ విడతల వారీగా అదనపు సాయాన్ని పొందవచ్చునని ఆయన తెలిపారు. కావున ఈ అవకాశాన్ని మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా నిర్మాణాలు ఉన్న గృహ నిర్మాణలబ్ధిదారులు ఉపయోగించుకొని కింద తెలిపిన నేతన్నలు ,ఎస్సీ మరియు ఎస్టీలకు ఇల్లు మంజూరు కాబ డిన బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో దాదాపుగా అసంపూర్తిగా 1340 మంది లబ్ధిదా రులు వివిధ దశలలో పెండింగ్ లోఉన్న ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు ఆశిస్తున్నాను అన్నారు.

## ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

### సిపిఐ ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్




**కమలాపురం,మేజర్న్యూస్:** కమలాపురం మండలం పరిధిలోని ఎర్రబల్లె కొత్తపల్లె ఎస్సీ కాలనీ దళితులకు డి పట్టాలు ఇచ్చిన స్థలాల్లో గ్రామ సర్పంచ్ ప్రతాపరెడ్డి వైసిపి నాయకుడు తిరుపాల్ ఓబుల్ రెడ్డిలు ఆక్రమించడం అన్యాయం సిపిఐ ఏరియా కార్య దర్శి ఆక్రమణకు గురైన స్థలాన్ని స్థానికులతో కలిసి చంద్రశేఖర్ పరిశీలించారు. తక్షణమే అర్హులైన ఎస్సీల కుటుంబాలకు స్థలాలు కేటాయించాలి అక్రమణ చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. దళితులకు అన్యాయం జరుగుతుంటే అధికారులు చూస్తూ ఎందుకున్నారో అర్థం కావడం లేదని వారికి అన్యాయం జరిగితే సిపిఐ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్థానిక ఎస్సీ దళితులు పాల్గొన్నారు.

# భానుడు భగ.. భగ

**కడప బ్యూరో - మేజర్న్యూస్:** రాష్టంలో ఎండలు దంచికొడుతున్నాయి. మార్చి మూడో వారంలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఎలా ఉంటాయోనన్న టెన్షన్లో ప్రజల్లో కనిపిస్తోంది. వేసవి ప్రారంభం నుంచే జిల్లాలో క్రమంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సగటు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4 డిగ్రీల మేర అదనంగా నమోదు అవుతున్నాయి. ఆదివారం జిల్లాలో 41 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజల్లో ఆందోళన మొదలైంది. ఏటా ఏప్రిల్- మేలో మంట పుట్టించే ఎండలు ఈసారి ముందే చుక్కలు చూపిస్తున్నాయి. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి. జిల్లాలో ఎండలు దడ పుట్టిస్తున్నాయి. కడప జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి. అసాధారణ వేడి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. నాలుగు రోజులుగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈనెల 11న 38 డిగ్రీలు, 14న 38, 15న 40 డిగ్రీలో నమోదు కాగా ఆదివారం 41 డిగ్రీలు నమోదయింది. మరోరెండు రోజులు కూడా ఇవే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, వేడిగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. దీంతో ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం జిల్లాలోని 10 మండలాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అందులో ఖాజీపేట, తొండూరులో 41.8 డిగ్రీలు, యర్రగుంట్ల, వేములలో 40.1 డిగ్రీలు, వేంపల్లి, సింహాద్రిపురం, ప్రొద్దుటూరు, ముద్దనూరు, చాపాడు, రాజుపాలెం మండలాల్లో 40 నుంచి 40.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. ఉదయం 10 గంటలకే ఎండల కారణంగా ప్రజల ఇంటి బాట పడుతున్నారు. రోడ్ల నిర్మానుష్యంగా మారుతున్నాయి. భూతాపం కారణంగా ఇప్పటికే గడిచిన 2024 చరిత్రలోనే అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు సృష్టించింది. ప్రస్తుత ఎండలను చూస్తే 2025 ఏం చేయబోతోందీ అన్న ఆందోళనలు మొదలయ్యాయి. ఈ సారి ఎండలు భారీగానే ఉండే అవకాశం ఉందని వాతావరణ అధికారులు అంచనాలు వేస్తున్నారు. గత శతాబ్ద కాలంలో 2024 అత్యంత వేడి సంవత్సరంగా నమోదైంది. 2025 కూడా అదే మాదిరిగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. 2023లో ఆరు నెలలు, 2024లో ఏడాది పొడవునా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 1901 నుంచి సేకరిస్తున్న సమాచారం ప్రకారం 2024 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు సృష్టించింది. ఉష్ణోగ్రత సగటున 0.65 డిగ్రీలు పెరిగింది. గతేడాది జనవరి నుంచి ఫిబ్రవరి మధ్యలో సాధారణం కంటే 0.40 డిగ్రీలు పెరిగింది. ఈ ఏడాది జనవరిలో ఉష్ణోగ్రత సగటున 0.94 డిగ్రీలు పెరిగింది. దీని ప్రభావము రానున్న రోజుల్లో మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ఎండలు మండిపోనున్నాయి. ఉదయం 10 దాటితే ఎండల వేడి అధికంగా ఉంటుంది. మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎండల దాటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు.

# ఎండీయూ మాటున దోపిడీ


జిల్లా వ్యాప్తంగా 1239 రేషన్ షాపులు కొనసాగుతున్నాయి. అదనంగా మరో 100 కు పైగా కొత్త దుకాణాలు రానున్నాయి. గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లోని రేషన్ షాపుల క్రమబద్ధీకరణకు రెవెన్యూశాఖ ఇటీవల కసరత్తుమొదలు పెట్టింది. ఆమేరకు గత నాలు గు నెలల క్రితమే ప్రభుత్వం జిల్లా అధికారుల నుంచి ప్రభుత్వం కూడా అన్ని వివరాలను సేకరించింది. కానీ కారణం ఏమైనప్పటికీ ప్రక్షాళ నకు ప్రభుత్వం వెనకడుగు వేస్తోంది. జిల్లాలోని 1239 రేషన్ దుకా ణాల ద్వారా 5,49,744 తెల్లరేషన్ కార్డులు, అంత్యోదయ అన్న యో జన (ఏఏవై) కింద 36,608 వార్డులు కలిగిన కుటుంబాలకు సరుకుల పంపిణీ జరుగుతున్నది. మొత్తం 17,62,579 మంది లబ్దిపొందు తున్నారని తెలుస్తోంది. రేషన్ సరుకుల పంపిణీకి సంచార వాహనాల (ఎండీయూ)ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. జిలాలో 366 ఎండీయూ వాహనాల ద్వారా బియ్యం, చక్కెర, నిత్యావసరాలు ఇంటి వద్దకే చేరవే స్తున్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది. రాష్ట్ర ఖజనాపై ఆర్థిక భారం అయినప్పటికీ గత వైసీపీ ప్రభుత్వం ఈ ఎండీయూ వ్యవస్థని తీసుకొచ్చి కొంత మందికి ఉపాధి కల్పించింది. అయితే ఈ వ్యవస్థ పూర్తిగా పక్కదారి పట్టింది. గతంలో రూ.60వేల మొత్తాన్ని డిపాజిట్గా తీసుకుని ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి వారికి నెలనెల వాహన నిర్వ హణ, వేతనం కింద రూ.18వేలను ప్రభుత్వం చెల్లించేది. ఈ వాహ నాలు పొందిన వారిలో ఎక్కువ మంది వైసీపీ కార్యకర్తలే ఉన్నట్లు ఆరో పణలున్నాయి. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతమంది ఎండీయూ నిర్వాహకులు వెళ్ళిపోయారు. కొందరు మాత్రం కొనసాగుతున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది కార్డుదారులు రేషన్ షాపులకు వెళ్లి సరుకులు తెచ్చుకుం టున్నారు. గ్రామంలో బడో, గుడో కేంద్రంగా చేసుకుని రేషన్ పంపిణీ జరుగుతోంది. అయినా ఎండీయూ వాహనాల నిర్వహకులు మాత్రం ట్రాన్స్పోర్టు, వాహనాల నిర్వహణ, వేతనం పేరుతో ప్రభుత్వం ఇచ్చే సొమ్మును స్వాహా చేస్తున్నారు. మండల స్థాయి అధికారులు సైతం కమీషన్ల కోసం వీరికే వత్తాసు పలుకుతున్నారు. నెలకు రూ.18 వేలు దిగమింగేస్తున్నారు. ఈ వాహనాలు తిరగడం లేదని అందరికి తెలిసిన విషయమే. ఇటీవల జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రొద్దుటూరు ప్రాం తంలో పర్యటించినప్పుడు ఎండీయూ వాహనాలు ఎందుకు తిరగడం లేదని, రేషన్ సరుకులను లబ్దిదారుల ఇళ్ళకు చేరవేయాలి కదా? అంటూ ఆరా తీసిన విషయం తెలిసింది. కానీ అధికారుల నుంచి మాత్రం మౌనమే సమాదానం అయింది. జిల్లా వ్యాప్తంగా ఇదే తంతు. ప్రభుత్వ మార్పు, నిర్వహణ సరిగ్గా లేక ఇప్పటికే 100కు పైగా ఎండీయూ వాహనాలు మూలనపడగా మిగిలినవి కూడా పూర్తి స్థాయిలో తిరగడం లేదు. అయినా అధికారులు మాత్రం వాహనాలన్ని సక్రమంగా తిరుగుతూ నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నాయని రికార్డుల్లో పొందుపరుస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఎండీయూ వాహనాల నిర్వహాలు రేషన్ బ్లాక్ మార్కెట్కు కీలకంగా వ్యవహరిస్తున్నారు. వారికి వచ్చే రేషన్ను కార్డుదారులకు పంపిణీ చేయకుండా నగదును చెల్లించి రేషన్ను అడ్డదారుల్లో రేషన్ వ్యాపారులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో వాహన నిర్వాహకుడికి రెండు రేషన్ షాపులను కేటాయించినట్లు తెలుస్తోంది. కడప నగరంలో ఒక్కో రేషన్ దుకాణానికి 700 నుంచి 900 కార్డుల వరకు ఉన్నాయి. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ వంటి అర్బన్ ప్రాంతాల్లో 600 నుంచి 750 మధ్య కార్డులకు ఒక దుకాణం, గ్రామీణ ప్రాంతాల్లో ఒక షాపుకు 400 నుంచి 500 కార్డులు ఉన్నాయి. దీంతో ఎండీయూ వాహనాల నిర్వహకులు సగం రేషన్ మాత్రమే పంపిణీ చేసి మిగిలిన వాటిని యథేచ్ఛగా బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారు. ఈ వ్యవహారం తెలిసినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఎందుకంటే మండల స్థాయి అధికారులకు ఈ ఎండీయూ నిర్వాహకుల నుంచి పెద్ద ఎత్తున మామూళ్లు చేరుతున్నాయి.

**చెక్ పెట్టని కూటమి ప్రభుత్వం..**

ఎండీయూ వాహనాల కొనసాగింపుపై కూటమి ప్రభుత్వం పునరాలోచన చేస్తోంది. వీటిని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించవచ్చునే వాదనలు వినిపిస్తున్నాయి. ఆమేరకు జిల్లా అధికారుల నుంచి ఫీడ్బ్యాక్ తీసుకుంది. కానీ ఎందుకో వాటిని రద్దు చేయకుండా కొనసాగిస్తోంది. ఎండీయూ నిర్వాహకులతో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ఈ ఏడాది డిసెంబర్ వరకు ఉన్నట్లు తెలుస్తోంది. అందువల్లే ఎండీయూ వాహనాలను తొలగించకుండా కొనసాగిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. వాహనాలు తిరగకపోయినా నెలకు వారికి రూ.18వేలు చెల్లిస్తున్నట్లు సమాచారం. నిజంగా వాహనాలను తిప్పి రేషన్ను కార్డుదారుల ఇళ్ళ వరకు చేరిస్తే చెల్లించేందుకు ఎవరికి అభ్యంతరం ఉండకపోవచ్చు. కానీ వాహనాలు తిప్పకుండానే రూ.18వేలు స్వాహా చేయడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవైపు పేదలకు ఇవ్వాల్సిన బియ్యం ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్కు తరలిస్తూ మరోవైపు ఇలా ప్రభుత్వ సొమ్మును అక్రమంగా దోచుకు తినడంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

## పోలేరమ్మ జాతరలో పాల్గొన్న అదనపు సమన్వయకర్త, సర్పంచ్

**పోరుమామిళ్ల మేజర్న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని రంపాడు రోడ్డులో ఉన్న పోలే రమ్మ జాతర వైభవంగా జరిగింది. ఆదివారం చివరి రోజు పలు వీధుల నుండి మహిళలు బ్యాండు, డీజేలతో ఎంతో ఉత్సాహంగా అమ్మవారికి బోనాలు సమర్పించా రు. భక్తులు కానుకలను సమర్పించుకొని తమ మొక్కుబడిని చెల్లించుకున్నారు. ఈ జాతర కార్య క్రమంలో వైఎస్ఆర్సిపి బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వనాథ్ రెడ్డి పోరు మామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ వైఎస్ ప్రెసిడెంట్ రాళ్లపల్లి రవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# యర్రగుంట్లలో ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘ సమావేశం



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: స్థానిక కాంప్లెక్స్ నందు ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘ సీనియర్ నాయకులు సాకె. రాధాకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాకె. రాధాక్రృష్ణ మాట్లాడుతూ కార్మికుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన సంక్షేమ బోర్డు లోని 1600 కోట్లు నాటి దోపిడీకి గురి కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 48 వేల మందికి పరిహారం అందలేదని, సంక్షేమ బోర్డు నిధులను కార్మికులకే ఖర్చు చేయ్యాలని సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్న పట్టించుకోలేదని విమర్శలు చేశారు. నేటి ప్రభుత్వం ఎన్నికల ముందు సంక్షేమ బోర్డు ద్వారా 12 రకాల సంక్షేమ పథకాలే కాకుండా పనిముట్లు అందిస్తామని, మేనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వంగలి దానం, రవికుమార్, కె. శ్రీనివాసులు, రామాంజనేయులు, దయాకర్, చిరంజీవి, సాధక్, ప్రతాప్ రెడ్డి, జయరామిరెడ్డి, రాఘవ, వెంకటసామి, కె. బాబు రామాంజనేయులు బాబు యస్.సుబ్బారాయుడు రామసుబ్బయ్య మేస్త్రి. సుబ్బారాయుడు సుబ్రహ్మణ్యం యర్రయ్య మహబూబ్ బాషా, శ్రీనివాసులు శ్రీకాంత్, వెంకటరాముడు మేస్త్రి. సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్నపల్లో స్వచ్ఛత పై అధికారుల సీతకన్నేల ?



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలం లోని సన్నపల్లె గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హై సేవా కార్యక్రమంను నిర్వహించడం లేదని ఆ గ్రామ తెదేపా యువ నాయకులు సోమల త్రివిక్రమ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో స్వచ్ఛత హై సేవ నిర్వహించాలని, ప్రజల్లో స్వచ్ఛత పై అవగాహన పెంపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మొదలుకుని ప్రతి ఒక్కరూ కార్యక్రమ ప్రాధాన్యత వివరిస్తుంటే సన్నపల్లె గ్రామంపై అధికారులు శీతకన్ను వేశారని ఆరోపించారు . దేవుడు వరమందిస్తున్నా పూజారి అడ్డుపడుతున్నట్లు వ్యవహరిస్తున్న అధికారులు మా గ్రామంలో స్వచ్ఛత పైన దృష్టి పెట్టడమే మరిచారనీ దీనికి బాధ్యులైన పంచాయతి కార్యదర్శి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. అలాగే ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇవ్వనున్నట్లు తెలిపారు. మన ప్రియతమ శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిర్దిష్ట మైన ప్రణాళికలతో ముందుకు వెళుతుంటే కొంతమంది అధికారుల అలసత్వ ఫలితంగా ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రజలకు చేరువ కాలేకున్నాయని ఆయన ఆరోపించారు.

# అమరజీవికి ఘన నివాళి



**చాపాడు మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతిని మండల సెం ట్రల్ లైబ్రరీలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జె.శివ శంకర్ రెడ్డి మాట్లాడుతు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అన్నార, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఎంతగానో కృషి చేశారన్నారు. మహాత్మాగాంధీ భోదించిన సత్యం, అహింసకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడన్నారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొని, పలుమార్లు జైలుకు వెళ్ళిన గాంధేయవాదన్నారు. మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు వారి కష్టాలపై చలించి, భాషా ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి, ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అమరులు అయ్యారన్నారు. పొట్టి శ్రీరాములు మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆంధ్రుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాఠకులు విద్యార్థిని విద్యార్థులు నక్కలదీన్నే బిడిసి వి.రవిశంకర్ రెడ్డి గ్రంథాలయ అధికారి జె. శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# అమరజీవి త్యాగం అందరికీ ఆదర్శనీయం !

### పొట్టి శ్రీరాములు జయంతి సంస్మరణ సభలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు




**కడప, మేజర్‌న్యూస్:** ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయంమని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సంస్మరణ సభ జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ అప్పట్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి, చివరికి జాతికోసం ప్రాణాలర్పించిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. దేశంలోని భాషా ప్రయుక్త రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచిన ఆయన మన తెలుగువారని చెప్పుకోవడం గర్వకారణమన్నారు. అంతటి మహోన్నత, స్వాతంత్ర్య సమరయోధులు అమరజీవి త్యాగాన్ని ఈ రోజు తెలుగువారందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం గతంలో ఎంతోమంది ప్రాణాలర్పించారన్నారు. జాతి గౌరవం కోసం వారి జీవితాలను ఫణంగా పెట్టిన మహనీయుల సేవలను మననం చేసుకుంటూ, ఈ తరం సమాజానికి స్ఫూర్తిని ఇచ్చేటందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి సంస్మరణ సభలను నిర్వహించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. దృఢ సంకల్పం, ఉన్నతాశయం, అకుంఠిత కార్యదీక్ష, నిబద్ధత, సమయ స్ఫూర్తి... వంటి అత్యున్నత విలువలకు అమరజీవి పొట్టిశ్రీరాములు నిలువెత్తు నిదర్శనం అన్నారు. విధినిర్వహణలో ప్రతి ఉద్యోగికి ఆయన అత్యున్నత విలువలు స్ఫూర్తిదాయకం అన్నారు. తన 25వ సంవత్సరంలో పొట్టి శ్రీరాములు భార్య చనిపోవడంతో జీవితంపై విరక్తి కలిగి తన ఆస్తి మొత్తం అన్నదమ్ములకు ఇచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహా త్యాగి అన్నారు. 1930 సంవత్సరంలో సత్యాగ్రహంలో పాల్గొని ఆయన జైలు జీవితాన్ని కూడా అనుభవించారన్నారు. ఒకానొక సందర్భంలో మహాత్మా గాంధీ పొట్టిశ్రీరాములు గురించి ప్రస్తావిస్తూ.. "దేశం నలుమూలలా పొట్టి శ్రీరాములు లాంటి మానవత్వం ఉన్న వారు ఉంటే చాలు మన దేశాన్ని సమున్నత స్థానంలో, అత్యున్నత విలువలు నింపగలను" అనే ధీమాను వ్యక్తం చేశారంటే.. ఆయన ఎంతటి ఆశయ సాధకులో ప్రస్ఫుటమవుతోందన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం. ప్రత్యేక రాష్ట్రం కావాలని గాంధేయ మార్గంలో పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమర జీవి త్యాగాన్ని ఈ తరం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి ముందుగా.. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి డీఆర్వోతో పాటు పలువురు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ ఈడి రాజ్యలక్ష్మి, కలెక్టరేట్ అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్‌లోకి మజ్దూర్ యూనియన్ నుండి చేరికలు




**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ చేరికలో భాగంగా రీజినల్ కార్యదర్శి ఏఆర్ రామ్మూర్తి, డిపో కార్యదర్శి మునెయ్య ఎంప్లాయిస్ యూనియన్ లీగల్ అడ్వైజర్ ఆర్ శ్రీనివాసులు ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి,అడ్వకేట్, ఆకుల వెంకట శివరామ్‌లు, బిఎస్ రెడ్డిలు మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఎం ప్లాయిస్ యూనియన్ కార్మికులు సమస్యలపై ఎప్పటికీ ముందంజలో ఉంటూ కార్మికులను అక్కున చేర్చుకుంటూ వారి సమస్యలను సాధించడం పట్ల ఆకర్షితులైన మద్దూర్ యూనియన్ నాయకులు 20 మంది చేరడంపై అభినందించారు. అంతేకాకుండా వారికి ఎంప్లాయిస్ యూనియన్‌లో సముచిత స్థానం కల్పిస్తామని వారి ఆలోచనలను యూనియన్ కోసం అందరితో కలిసి ముందుకు వెళ్తామని యూనియన్ బలోపేతానికి అందరూ కృషి చేయాలని తెలిపారు. కార్మికుల కోసం ఎప్పటికీ అందుబాటులో ఉంటూ పని చేస్తామని ఎంప్లాయిస్ యూనియన్‌లో సమస్యలు పరిష్కరించడానికి భవిష్యత్ కార్యాచరణ,కసి, పట్టుదలతో మైదుకూరు డిపో యూనియన్ నాయకులు ముందుండాలని సోదరులుగా ఉండి పని చేసుకుంటూ కార్యాచరణతో ఉండాలని మేము కూడా మీకు తోడుగా ఉంటూ సాయి శక్తుల యూనియన్ కోసం పనిచేస్తామని తెలిపారు. అంతేకాకుండా గతంలో చాలామంది పెద్దలు యూనియన్ కోసం పనిచేశారు. వారందరూ ఇప్పుడు రిటైర్మెంట్ అయి ఉన్నారు అయినా వారి సలహాల మేరకు అవసరమైతే అందరితో కలిసి పని చేస్తామని తెలిపారు. డిపోలో ఉద్యోగుల శ్రేయస్సు చూడడం లేదు సమస్యల పైన ఎన్నో ఇబ్బందులు గురి కావడం జరుగుతుంది చార్ట్ కీలు తారుమారు చేయడం మహిళా కండక్టర్లు చార్ట్‌కి విషయంలో ఒత్తిడికి లోనై ఉన్నారు. సస్పెండ్ రిలీవ్ చేస్తామంటూ భయపెడుతూ భయభ్రాంతులకు గురిచేయడం తగదని తెలిపారు. ఏఐటియుసి నిత్యం ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటున్న వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఎప్పుడు ఇలాగే పని చేయాలని ఏఐటీయూసీ శివరాము కోరుతూ ఆర్టీసీ కార్మికులు కూడా ఏఐటీయూ సభ్యత్వం తీసుకుంటూ ఐక్యమత్యంతో కలిసి ఉద్యమాలు చేయాలని తెలియజేస్తూ యూనియన్ నాయకులకు ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. యూనియన్‌లో యువతరానిదే రాబోవు కాలమని మనమందరం యూనియన్ కోసం పనిచేస్తూ మన సమస్యలను పరిష్కరించుకుంటూ సాధించుకుందామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయండి మంచి ఫలితాలు సాధించండి

### పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :** రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికి ఆల్ ది బెస్ట్ అంటూ ప్రోత్సహిస్తూ పరీక్షల లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలే జీవితంలో ఉన్నత చదువుకు తొలి మెట్టు. మీరందరూ పరీక్ష హాల్‌కు ముందుగానే చేరుకోండి. మీ తల్లిదండ్రుల కష్టాలను, ఉపాధ్యాయుల శ్రమను, మీ భవిష్యత్తును గుర్తు చేసుకుని ఎలాగైతే పరీక్షలకు సన్నధమయ్యారో అదే విధంగా పరీక్షలు ఎలాంటి ఒడిదుడుకులకు, ఒత్తిళ్లకు లోను కాకుండా ప్రశాంతంగా రాయండి. అందరూ విద్యార్థులకు మరోమారు ఆల్ ది బెస్ట్ వరప్రసాద్ తెలిపారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**కడప,మేజర్‌న్యూస్:** నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా డి డి యు-జి కే వై పథకం కింద ఎస్ఈఈడిఏపి సౌజన్యంతో 18-32 సంవత్సరాల గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణఅందిస్తున్నట్టు సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ ఎన్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. కంప్యూ టర్ హార్డ్వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ , జూనియర్ సాఫ్ట్‌వేర్ వెబ్ డెవలపర్, బ్యూటీ థెరపీ వంటి కోర్సులలో శిక్షణ ఇవ్వబడుతుంది. 4 నెలల శిక్షణ, ఉచిత వసతి, భోజన సదుపా యం, సర్టిఫికేట్, ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 9063082227 సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

# బైక్‌ను ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి..!

## మృతి చెందిన ఫోటోగ్రాఫర్ సుధీర్



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డు టీటీడీ కళ్యాణమండపం సమీపంలో అతివేగంగా వచ్చి స్కూటర్ ని ఢీ కొట్టిన సంఘటనలో బద్వేల్ పట్టణానికి చెందిన వెంకటయ్య నగర్ నివాసి సుధీర్ అనే యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకెళితే సుధీర్ ఫోటో స్టూడియోషాపులో పని ముగించుకొని ఇంటికి వెళుతున్న సమయంలో వేగంగా వచ్చిన కారు ఢీకొన దారుణ సంఘటన జరిగింది ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుపక్కల వారు 108కు సమాచారం ఇచ్చి వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరిశీలించిన డాక్టర్ గాయపడిన వ్యక్తి మరణించాడని ధ్రువీకరించారు. ఆ విషయం తెలుసుకున్న కుటుంబీకులు రోదనాలతో ఆసుపత్రి ఆవరణ ముందు మారుమోగాయి. మృతుడికి వివాహం కావడం పట్ల ఒక అబ్బాయి అమ్మాయి ఇద్దరు పిల్లలు చిన్నారులు కావడంతో తన భర్త మృతి చెందడంతో ముదిరి భార్య తమ పిల్లలను పట్టుకొని రోధిస్తుంటే ఆమెను ఎవరు అదుపు చేయలేకపోయారు. పోషించే ఇంటి పెద్ద మరణించడంతో మేము పిల్లలు ఎలా జీవించాలో అర్థం కావడం లేదని ప పలువురిని పట్టుకొని మృతుని భార్య రోధిస్తు ఉండడంతో చుట్టుపక్కల వారు ఆమెనుఓదార్చలేక కన్నీటి పర్వతమయ్యారు. మృతుడు ఫోటోగ్రాఫర్ వృత్తిలో సాగిస్తూ వచ్చిన అరో కొరో సంపాదనతో తమ భార్యాబిడ్డలను పోషించుకుంటూ వచ్చేవాడని ఉన్న పలంగా ప్రమాదం రూపంలో అతను మృతి చెందడంతో ఆ కుటుంబాని పోషించే పెద్దదిక్కు కోల్పోవడంతో పిల్లల భవిష్యత్తు ఆచమ్య గోచరంగా తయారైందని పలువురు బాదనువ్యక్తం చేశారు. ఈ ప్రమాదం పట్ల మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు వేడుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు ఆర్కే రాజారెడ్డి రాము స్టూడియో అధినేత రాంప్రసాద్ వాసు స్టూడియో అధినేత మదనపల్లి వాసు జోషి రమణ నాగేంద్ర స్టూడియో యజమాని నాగేంద్ర న్యూ బాంబే స్టూడియో అధినేత నారాయణ మస్తాన్ అన్న తదితరులు స్టూడియో యూనియన్ సభ్యులు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములను స్ఫూర్తిగా తీసుకోవాలి

## టీడీపీ యువ నాయకులు రితీష్ రెడ్డి



**బద్వేల్ టౌన్, మెజర్‌న్యూస్ :** బద్వేల్ టీడీపీ కార్యాలయంలో ఆదివారం రోజు అమరజీవి పొట్టి శ్రీరాములు "జయంతి" సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి బద్వేల్ టీడీపీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి, బిజెపి అభ్యర్థి బొజ్జ రోశన్న, ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని, వారి ఆశయాలను, సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన కోసం ఆమరణ దీక్ష చేపట్టి,ప్రాణాలను అర్పించి, అమరజీవిగా నిలిచిన మహానీయుడు శ్రీ పొట్టి శ్రీరాములన్నారు. మహాత్ముడు భోదించిన ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన ఘనత శ్రీరాములదన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీ వెంట నడిచి, సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని, జైలుశిక్ష అనుభవించారన్నారు. అటువంటి మహనీయుడిని గుర్తు చేసుకోవడం, మనందరి బాధ్యతని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వారు పొట్టి శ్రీరాములు గారిని సేవలను గుర్తు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని వారు కొనియాడారు . మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌టి సభ్యులు, జోన్ చైర్మన్ సుబ్బారావు, గవర్నర్ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు




**ఖాజీపేట మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఖాజీపేట బస్టాండు నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వారు పొట్టి శ్రీరాములు గారిని సేవలను గుర్తు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని వారు కొనియాడారు. 1901 మార్చి 16న కురువయ్య, మహాలక్షుమ్మ అనే పుణ్య దంపతులకు జన్మించిన పొట్టి శ్రీరాములు స్వాతంత్ర సంగ్రామంలో గాంధీజీ అనునూయుడిగా పలు ఉద్యమాల్లో పాల్గొన్నారనీ స్వాతంత్ర సమపార్జన తర్వాత తమిళుల నుండి తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలనే సంకల్పంతో 1952 అక్టోబర్ 19న మద్రాసులో బులుసు సాంబమూర్తి సాంబమూర్తి ఇంటిలో నిరాహార దీక్ష ప్రారంభించారనీ రోజులు గడుస్తున్న అప్పటి ప్రభుత్వం లో కదలిక లేక క్రమక్రమంగా ఆయన దేహం బలహీనమై 58 రోజులపాటు ఆహారం లేకపోవడంతో చిక్కి శల్యమైనా దీక్షను కొనసాగిస్తూ నిరాహార దీక్షా కాలంలో ఆహారం తీసుకోక దుర్భర జీవనాన్ని గడిపి డిసెంబర్ 15 రాత్రి 11 గంటల 23 నిమిషాలకు ఆయన పరమపదించారనీ ఇలా పొట్టి శ్రీరాములు గారు ఆంధ్ర రాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్న మహనీయుడని వారు కొనియాడారు. చివరికి పొట్టి శ్రీరాములు బలిదానంతో 1953లో ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సమ్మతించిందనీ తమిళనాడు నుండి తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం బలిదానం చేసుకున్న గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని వారు గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలను తెలుగువారందరూ చిరస్మరణీయంగా గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గాదంశెట్టి వెంకటసుబ్బయ్య జాయింట్ ట్రెజరర్ తరిసా లక్ష్మీ కుమార్ రీజియన్ సెక్రటరీ తరిసా సురేష్ విజయం సెక్రటరీ ఆర్లగడ్డ వీరయ్య మాజీ రీజియన్ చైర్మన్ తాత వెంకట సుబ్రహ్మణ్యం సభ్యులు బాలసుబ్రమణ్యం వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# భాజపా మండల అధ్యక్షుని ఎన్నికను వ్యతిరేకిస్తున్న కార్యకర్తలు



**ఖాజీపేట మేజర్‌న్యూస్:** ఖాజీపేట భాజపా మండల అధ్యక్షునిగా పోకల శ్రీకాంత్ రెడ్డి ఎన్నికను వ్యతిరేకిస్తున్నట్లు ఖాజీపేట భాజపా నాయకులు ఆదివారం విలేఖర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా భాజపా సీనియర్ నేత మద్దూరి హరి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అతి పెద్దదైన దశాబ్దాల చరిత్ర గలిగిన కాంగ్రెస్ పార్టీని ఢీకొని గత మూడు పర్యాయాలుగా అనగా దాదాపు 15 సంవత్సరాల కాలం నుండి భారతదేశాన్ని పరిపాలిస్తున్న అతి పెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ. ఉత్తరాది రాష్ట్రాలలో పార్టీకి బలం సంపూర్ణంగా ఉన్నప్పటికీ దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పుడిప్పుడే బలం పెంచుకుంటుంది. గత 2024 ఎన్నికల గమనిస్తే గతంలో కంటే అటు పార్లమెంటులోని అయితేనేమి ఇటు అసెంబ్లీలో అయితేనేమి ఎక్కువ రాష్ట్రాలలో ఎక్కువ సీట్లను గెలుచుకుని బలం పెంచుకుంటూ ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో సైతం అసెంబ్లీలో,పార్లమెంట్లో తన బలాన్ని పెంచుకుంటూ పోతుంది. ఇలాంటి సందర్భంలో నియోజకవర్గాల్లో తన బలాన్ని పెంచుకుంటున్న స్థితిలో మైదుకూరు నియోజకవర్గంలో ప్రత్యేకించి ఖాజీపేటలో పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. దానికి కారణం ఎవరినీ సంప్రదించకుండా నియమించిన నూతన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుని నియామకమే. 2014 నుండి 2024 వరకు ఖాజీపేటలో 16 మందితో భాజపా మండల కమిటీ కొనసాగుతూ ఉన్నది 2024లో సైతం తమ శక్తి మేరకు కమిటీ సభ్యులు కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ తెదేపా విజయానికి కృషి చేశారు అలాంటి మండల కమిటీను సంప్రదించకుండా ఆయన్ని ఎన్నిక చేయడం బాధాకరమన్నారు. భాజపా ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు దాసరి ఉదయ్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం 2024 లో పనిచేసిన పోకల శ్రీకాంత్‌రెడ్డిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్వలాభం కోసం పార్టీ మారిన అతన్ని భాజపా మండల అధ్యక్షునిగా నియమించడం చాలా దారుణమని వాపోయారు. పోకల శ్రీకాంత్ రెడ్డిని మండల అధ్యక్షునిగా ఎన్నుకునేటప్పుడు మండల కమిటీను సంప్రదించకపోగా మైదుకూరు నియోజకవర్గం భాజపా సమన్వయకర్తగా ఉన్న మాచునూరు సుబ్బరాయుడుని సైతం సంప్రదించకపోవడం చాలా దారుణమన్నారు. రెడ్డి సంఘం అధ్యక్షులు భాజపా కార్యకర్త మంచాల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వైకాపా విజయం కోసం శ్రమించిన ఒక పాఠశాల యజమాని భాజపాలోకి వచ్చి ఉన్నత స్థాయి పదవిని పొందాడు ఆయన అనునీయుడైన ఒకే ఒక్క కారణంతో ఎవరినీ సంప్రదించకుండా శ్రీకాంత్ రెడ్డిని మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నారు అధ్యక్షునిగా ఎన్నికయి దాదాపు నాలుగు నెలలు కావస్తున్నప్పటికీ ఒక బూతు స్థాయి కమిటీ నియామకము కానీ లేదా ఆయన పాత కమిటీలోని ఏ ఒక్క వ్యక్తిని కలుపుకొనిపోయే మనస్తత్వం కలిగిన వ్యక్తి కాకపోవడం గమనార్హం అనీ కనీసం పార్టీ పరంగా ఏ ఒక్క కార్యక్రమానికి లేదా హిందుత్వం పైన జరిగిన ఏ ఒక్క సంఘటనను ఖండిస్తూ కనీసం ఒక పత్రిక ప్రకటన ఇవ్వడానికి కూడా ధైర్యం చేయలేని ఆయన్ని మండల అధ్యక్షునిగా నియమిస్తే ఆయన సారధ్యంలో మేము ఏ విధంగా భాజపా బలోపేతానికి కృషి చేయాలి అని భాజపా అధినాయకత్వాన్ని మేమందరం సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. భాజపా సీనియర్ కార్యకర్త తుమ్మలూరు అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఇంతమంది కార్యకర్తల అభీష్టానికి వ్యతిరేకంగా వ్యక్తిని అధ్యక్షునిగా కొనసాగించడంలో అర్థం లేదనీ ప్రయోజనం అసలే ఉండదనీ ఇకనైనా ఈ విషయంలో అధిష్టానం పునరాలోచించాలని కోరారు. విలేకరుల సమావేశంలో మద్దూరి హరిభాస్కర్ రెడ్డి ,మంచాల రాజశేఖర్ రెడ్డి, దుగ్గిరెడ్డి శివప్రసాద్ రెడ్డి , దుద్దికుంట ఎరికల్ రెడ్డి, తుమ్మలూరు అశోక్ రెడ్డి ,నరహరి మాలకొండయ్య , భాజపా ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు దాసరి ఉదయ్ మద్దిక శివరామి రెడ్డి మరియు పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.


# మంత్రి లోకేష్‌కు రుణపడి ఉంటాం




**కాశినాయన, మేజర్‌న్యూస్:** శ్రీ అవధూత కాశినాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో ఫారెస్ట్ అధికారులు ఇటీవల పలు భవనాలను కూల్చివేసిన విషయం తెలిసిందే.ఈ విషయంపై నారా లోకేష్ స్పందించి ఆయన తరపున ఖాదీ, గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరిని జ్యోతి క్షేత్రానికి పంపించి పునర్నిర్మాణ పనులు పూర్తి అయ్యే వరకు అక్కడే ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. అప్పటినుండి పనులు పూర్తయ్యే వరకు ఆయన పర్యవేక్షిస్తున్నారు. దీంతో స్థానిక టిడిపి నాయకులు పునర్నిర్మాణ పనులు పూర్తయిన భవనం వద్ద థాంక్యూ లోకేష్ సార్ అనే పోస్టర్లను విడుదల చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాదిమంది జ్యోతి క్షేత్ర భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా స్పందించిన వెంటనే కూల్చివేతలను పునర్నించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నారా లోకేష్ నిలిచిపోయారన్నారు.. కూటమి ప్రభుత్వం మాట చెప్పిందంటే పూర్తి చేసే వరకు నిద్రపోమన్నారు.. మంత్రి నారా లోకేష్ కు కాశిరెడ్డి నాయన భక్తులు ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలోఖాదీ%డ% గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి,టిడిపి నాయకులు ముడుమాల రమణారెడ్డి, రవీంద్రారెడ్డి, బంగారు గురివిరెడ్డి, బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, రాజారెడ్డి. కృష్ణారెడ్డి, పోలిరెడ్డి, కల్వకురి రమణ, రోహిత్ రెడ్డి,గురువయ్యా, విజయ్ కుమార్ రెడ్డి,సుధాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# జానపద కళారూపం.. 'కోలాటం'

## - తిరునాళ్లకు సిద్ధమవుతున్న కోలాట బృందాలు
## - పునదర్శనమిస్తున్న పల్లెపద సంస్కృతులు





పులివెందుల మేజర్ న్యూస్ ప్రాచీన పల్లె పద సంస్కృతులు దర్శన మిస్తున్నాయి. వేడుకల నేపథ్యంలో కోలాట బృందాలు సిద్ధమవుతున్నాయి. ప్రజా
దరణ పొందుతున్న కోలాటం ఒక జానపద కళారూపం. శివరాత్రి మొదలుకుని ఉగాది వరకు తిరునాళ్ళు, జాతరలు, చల్లముద్ద వేడుకలు నిర్వహిస్తారు, వీటికి జాతీయ స్థాయిలో జరుపుకునే పండుగల కంటే ఘన చరిత్ర ఉంది. ఇటీవల కాలంలో కోలాటానికి విశేష ఆదరణ లభిస్తోంది. ప్రజాజీవితంలో అన్ని జానపద కళా రూపాలతో పాటు ఈ కోలాట నృత్యం కూడా తెలుగు జానపదుల జీవితాలతో పెన వేసుకుకు పోయింది. పెద్దల్నీ, పిల్లల్నీ అందర్నీ అలరించిన కళారూపం కోలాటం. కోలాట నృత్యాలు ప్రతి పల్లెలోనూ విరామ సమయాల్లో రాత్రి పూట పొద్దు పోయే వరకూ చేస్తూ వుంటారు. భక్తి భావంతో దేవుని స్తంభాన్ని పట్టుకుని ఇంటింటికి తిరిగి ప్రతి ఇంటి ముందూ కోలాటాన్ని ప్రదర్శిస్తారు. ఈ కోలాట నృత్యాలను పెద్ద పెద్ద తిరుణాళ్ళ సమయంలోనూ, దేవుళ్ళ ఉత్సవాలలోనూ బహిరంగంగా వీధుల్లోనూ ప్రదర్శిస్తారు. కోలాటం ఒక రకమైన సాంప్రదాయక సామూహిక ఆట. కోల, ఆట అనే రెండు పదాల కలయిక వల్ల కోలాటం ఏర్పడింది. కోల అంటే కర్రపుల్ల అని అర్ధమనీ, ఆట అంటే క్రీడ, నాట్యం అనే అర్థాలుండడంతో కోలాటం అంటే కర్రతో ఆడే ఆట అనే అర్థంగా భావించవచ్చు. ఇందులో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది రెండు చేతులతోను కర్రముక్కలు పట్టుకొని పదం పాడుతూ గుండ్రంగా తిరుగుతూ లయానుగుణంగా అడుగులు వేస్తూ ఒకరి చేతికర్ర ముక్కలను వేరొకరి చేతికర్ర ముక్కలకు తగిలిస్తూ ఆడతారు. సాధారణంగా వీటిని తిరుణాళ్ళ సమయంలోనూ, ఉత్సవాలలోనూ పిల్లలు, పెద్దలు, స్త్రీలు ఎక్కువగా ప్రదర్శిస్తుంటారు. విజయనగర సామ్రాజ్యం కాలంలో ఈ ప్రదర్శనలు ప్రసిద్ధంగా జరిగినట్లు అబ్దుల్ రజాక్ అనే చరిత్రకారుడు వర్ణించాడు. విజయనగర శిథిలాలపై కోలాటం ఆడుతున్న నర్తకీమణుల శిల్పాలను నేటికీ మనం చూడవచ్చు. గ్రామదేవతలైన ఊరడమ్మ, గండి మైసమ్మ, గంగాదేవి, కట్టమైసమ్మ, పోతలింగమ్మ, పోలేరమ్మ దనుకొండ గంగమ్మ, మొదలగు గ్రామ దేవతల జాతర సందర్భంగా కోలాటం ఆడుతారు.

**కోలాట ప్రస్తావన:** పాల్కురికి సోమనాథుడు, పండితారాధ్య చరిత్రలో అనేక జానపద కళా రూపాలను వర్ణిస్తూ కోలాటాన్ని కోలాట గొడియ అని వర్ణించాడు. ఇతర నృత్య విశేషాలను వర్ణించినంతగా కోలాట గొడియ గురించి అంతగా వివరించలో వల్ల సోమనాథుని కోలానికి కోలాటం అంతగా అభివృద్ధి పొందలేదని వూహించవచ్చు. కాని విజయనగర సామ్రాజ్య కాలంలో ఈ కోలాటాలు ప్రసిద్ధంగ ప్రదర్శించినట్లు విదేశీ యాత్రికుడైన అబ్దుల్ రజాక్ వర్ణించిన విషయం తెలిసిందే. ఈ నాటికీ విజయనగర శిథిల శిల్పాల గోడల మీదా, శ్రీశైలం దేవాలయ ప్రాకారపు గోడలపైనా కోలాటం వేసే నర్తకీమణులు కోలాటపు శిల్పాలు చిత్రించబడివున్నాయి.

**జడకోపు కోపు ప్రత్యేకత:** కోపు అంటే నాట్యం, నాటకం, తీర్పు, నాట్యగతి విభేదం, ఆట, నాట్య గతి విశేషం అనే అర్థాలున్నాయి. కోలాటంలో అనేక మైన గతి భేదాలనే కోపులంటారు. ఈ కోపులకు పాటలోని మొదటి చరణాన్ని బట్టీ, గతికి తగ్గ భావంతోనూ, పురాణ పురుషులైన కృష్ణ, రామ మొదలైనవారి పేర్లతో పేర్లు పెడతారు. ప్రాంతాలను బట్టి కోపుల పేర్లూ మారుతూ వుంటాయి. పలనాటి సీమలో ప్రార్థ కోపు.... ఉద్ది తిరుగుడు కోపు.... వర గత్తెర కోపు ..... కృష్ణ కోపు, చెలియ కోపు, కంస కోపు, జడకోపు, భారత కోపు, భామ కోపు, లాలి కోపు, లంకె కోపు, కలువరాయ కోపు మొదలైనవి ఉన్నాయి. కోలాటంలో పాటనూ, పాటతోపాటు ఆటను మొదలు పెట్టటం ఎత్తుగడ అంటారు. అందరూ వలయంగా ఏర్పడి దేవతలకూ, దేవుళ్ళకూ, రాజకీయ నాయకులకూ జై కొట్టి, వారి వారి కిష్టమైన ప్రార్థనలు చేసి...... ఇట తయ్యకు తాధిమిత, అనడంతో ఆట ప్రారంభమౌతుంది. ఎత్తుగడ నుంచి పాట ఆట వేగాన్ని పుంజు కుంటుంది.



## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

### పలువురిని పరామర్శించిన తాల్లపల్లి మహేశ్వర్ రెడ్డి

చక్రాయపేట మేజర్ న్యూస్:రోడ్డు ప్రమాదంలో గాయపడిన చక్రాయపేట మండల అభివృద్ధి అధికారి రాజశేఖర్ రెడ్డిని ఆదివారం మండల ఇంచార్జీ తాళ్లపల్లి మహేశ్వర్ రెడ్డి ఆయనను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కుమారకాల్వ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు శివయ్య కుమారుడు శ్రీను బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని శ్రీను ను పరామర్శించారు. అనంతరం ప్రమాదవశాత్తు కాలు విరిగిన మాజీ డీలర్ ఆంజనేయులు ను పరామర్శించి అధైర్య పడకుండా ఉండాలని కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు ఎద్దుల చంద్ర, చిలేకాం పల్లి రామాంజనేయరెడ్డి, టిడిపి యువ నాయకుడు లొామడ గణేష్ రెడ్డి పలువురు టీడిపి శ్రేణులు పాల్గొన్నారు

## పక్కా గృహ లబ్ధిదారులకు అదనపు సాయం

### ఎంపీడీవో రమణా రెడ్డి

పోరుమామిళ్ల మేజర్న్యూస్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇచ్చిన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలలో అసంపూర్తిగా ఉన్న లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం అదనపు సాయం అందిస్తున్నట్లు పోరుమామిళ్ల ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణదారులకు గతంలో ఒక గృహానికి రూ. 1.80 లక్షలను ప్రభుత్వం అందజేస్తుండగా, ప్రస్తుతం అదనంగా మరికొంత సాయాన్ని అందిస్తోందని చెప్పారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ. 75 వేలు అదనపు సాయాన్ని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే పక్కా గృహ నిర్మాణాలను నిలుపుకున్న లబ్ధిదారులకు ఇది తీపి కబురు అన్నారు. మండలంలో దాదాపు 200కు పైగా పక్కా గృహాలు మధ్యలో ఆగి ఉన్నాయని, అదనపు సాయంతో వీటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

## గృహ నిర్మాణదారులకు అదనపు సాయం

### ఎంపీడీవో మహబూబ్ బీ



కలసపాడు మేజర్ న్యూస్ పిఎంఏవై, ఎన్టీఆర్ అసంపూర్తి గృహ నిర్మాణదారులకు ప్రభుత్వం అదనపు సహాయం అందిస్తున్నట్లు ఎంపీడీవో మహబూబ్ బీ తెలిపారు. శనివారం గ్రామ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణదారుల కు ఇస్తున్న 180000 లకు అదనంగా ఎస్సీ, బీసీలకు 50 వేలు: ఎస్టీలకు 75 వేల అదనపు సహాయాన్ని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఆగిపోయిన ఇంటి లబ్దిదారులకు ఇది తీపి కబురని ఎంపీడీవో అన్నారు. ఈ సంఖ్య మండలంలో బిల్ 37 ల్ ల్ 04 ఆర్ ల్ 53 ఆర్ సి 16 మండలంలోని మొత్తం హౌసింగ్ 614 అందులో కంప్లీట్ 514 మిగిలిన హౌసింగ్ కు సంబంధించిన 50,000 ఆర్థిక సహాయం ప్రభుత్వం ఇస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు . లబ్దిదారుల ను ప్రోత్సహించి గృహాలు పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ స్వయంసేవకుల ఆధ్వర్యంలో కవాతు



సింహాద్రిపురం మేజర్ న్యూస్ రాష్ట్రీయ స్వయంసేవక సంఘం 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని శత వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కడప జిల్లా సింహాద్రిపురంలోని జున్ను నారాయణ రెడ్డి ఆయిల్ మిల్ దగ్గర నుంచి పురవీధుల గుండా వందలాది మందితో ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు హిందువులంతా కలిసి కవాతును ఘనంగా నిర్వహించారు హిందూవులంతా ఏకమై ముందుకు సాగితే ప్రయోజనకరంగా ఉంటుందని ఆర్ఎస్ఎస్ ప్రతి నిధులు అభిప్రాయం వ్యక్తం చేశారు సంఘ్ కార్యకర్తలు పర్యావరణ పరిరక్షణ, గోరక్షణ, దేవాలయాల రక్షణ, సనాతనమైన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కు అంకితభావంతో కృషి చేస్తున్నారన్నారు హిందూ సమాజమంతా జాగృత మైతేనే భవిష్యత్తు కాలమంతా శుభప్రదంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అంజుగుట్టు వెంకటనాథరెడ్డి ప్రధాన వక్తగా పుట్ట శేషు వంగల శశి భూషణ్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ముఖ్యులు పాల్గొన్నారు

## కబడ్డీ ముగింపు పోటీల కార్యక్రమంలో వైకాపా నాయకులు

### క్రీడల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణ





పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని ధ్యాన్చంద్ క్రీడామైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి 34వ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమంలోఆదివారం మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, జె సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లె కిషోర్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు పెద్ద పీట వేశారన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి స్టేడియాలను నిర్మించా రన్నారు. విద్యార్థిని, విద్యార్థులు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవా లన్నారు. అనంతరం గ్రౌండ్లో జరుగుతున్న మ్యాచ్లను వారు ప్రారంభించారు.

## ఏఎస్‌డబ్ల్యూ గురుప్రసాద్‌ని సస్పెండ్ చేయాలి : డివైఎఫ్‌ఐ





జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జమ్మలమడుగు ఏ ఎస్ డబ్ల్యూ ఓ గురుప్రసాద్ ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేయాలని జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్ తెలిపారు. ఆదివారం నాడు స్థానిక కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత రెండు రోజులు క్రితం జమ్మలమడుగు లోని ఎస్సి కాలేజి హాస్టల్ నందు డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని ఇందులో సంభందిత హాస్టల్ వార్డెన్, పర్యవేక్షణాధికారిగా ఏ ఎస్ డబ్ల్యూ ఓ గురుప్రసాద్ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని అన్నారు.గతంలో ఇక్కడ ఏ ఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయం వుండేదని అప్పుడు అధికారి నిత్య పర్యవేక్షణ జరిగేదని ఇప్పుడు ఇక్కడవున్న ఆఫీసు ప్రొద్దుటూరులో ఏర్పాటు చేశారని అన్నారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ ఎప్పుడు వస్తారో,రారో కూడా ఎవ్వరికీ తెలియదని అన్నారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ గా వున్న గురుప్రసాద్ హాస్టల్స్ నీ పర్యవేక్షణ చేయకుండా ప్రొద్దుటూరులో పరిమితమై ఇక్కడ చుట్టపు చూపులగా వస్తూ వెళ్తున్నడని అన్నారు.గతంలో ఎస్సి కాలేజి హాస్టల్ నందు ఇద్దరు అమ్మాయిలు ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డారని అప్పుడే ఈయన వార్డెన్ ప్రభావతి పై చర్యలు తీసుకొని వుంటే ఇప్పుడు ఈవిధంగా జరిగేది కాదని అధికారులకు తప్పుడు నివేదికలు ఇచ్చి వార్డెన్ కు అండగా నిలిచాడు అన్నారు.ఆయన నిర్లక్ష్యం ఇప్పుడు ఒక ప్రాణం పోయిందని అన్నారు.కేవలం అధికారులు వార్డెన్ అందులో పనిచేసే వర్కర్లను సస్పెండ్ చేయడం కాదని విధులు పట్ల నిర్లక్ష్యంగా వహించిన ఏ ఎస్ డబ్ల్యూ ఓ గురు ప్రసాద్ పైన ఉన్న చట్టపరమైన చర్యలు తీసుకొని అతని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఆయనపై రేపు కలెక్టర్ గారికి ఫిర్యాదు కూడా చేయబోతున్నామని తెలిపారు. సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు సుబహాన్ సభ్యులు యాసిన్ పాల్గొన్నారు.

## చెరువులకు నీరు నింపండి : ఓబయ్య




కాశి నాయన మేజర్ న్యూస్ కాశినాయన మండలంలోని గంగనపల్లి నుండి వరికుంట్ల చెరువు వరకు గత ప్రభుత్వంలో నిలిచి పోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభిం చాలని ఏపీ దళిత వేదిక మండల కన్వీనర్ పెద్దల్లపల్లి ఓబయ్య ప్రభుత్వాన్ని కోరారు.. ఆయన మాట్లాడుతూ.. చెరువులకు నీరు లేక పంటలు పండే భూముల్లో నీటిమట్టం తగ్గి బీడు గా మారిపోతున్నాయని ఆయన అన్నారు. పొలాల్లో వేసిన బోర్లలో నీటిమట్టం తగ్గిపోవడంతో రైతులకు నీరు లేక పొలాలను వదిలేసి వలసలు వెళ్తున్నారని ఆయన అన్నారు.. కావున కూటమి ప్రభుత్వ నాయకులు వెంటనే స్పందించి లిఫ్ట్ ఇరి గేషన్ పనులు ప్రారంభిం చాలని ఆయన కోరారు. చెరువులకు నీరు నింపితే వేల ఎకరాల అట్ట భూము లు సాగు చేసుకుని రైతులు జీవనం సాగిస్తారన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..

## పరీక్ష కేంద్ర్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు : ఎంఈఓ శివప్రసాద్



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మండలంలో 747 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్షలకు హాజరవు తున్నారు. విద్యార్థిని విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులు పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేయబడ్డాయని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పౌరులు ఎవరూ కూడా పరీక్ష కేంద్రాల వద్ద ఉండరాదని తెలియజేశారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడిలకు లోను కాకుండా స్వేచ్ఛ వాతావరణం లో పరీక్షలు రాసే కేంద్రంలో వసతులు కల్పించబడ్డాయని మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ తెలియజేశారు. విద్యార్థులు ఎటువంటి అవకతవకలకుపాల్పడ కుండా పరీక్షలను చిత్తశుద్ధితో రాసి పాఠశాలకు ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకుమంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ తెలియజేశారు.

## నిరుపేదలకు అండగా అంబేద్కర్ సేవా సంఘం

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందచేత



చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని రామనపల్లి గ్రామంలోని హరిజనవాడలో యానాదయ్య మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు తంగేళ్ల గురయ్య గ్రామస్తులు సమక్షంలో అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో యానాదయ్య అంత్యక్రియలు జరుపుటకు సంఘం తరపున రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు గురయ్య మాట్లాడుతూ అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వ ర్యంలో నిరుపేదలు ఎవరైనా రామనపల్లి హరిజనవాడలో మరణిస్తే వారి కుటుంబానికి అండగా సంఘం తరపున తమవంతు సహాయంగా మట్టి ఖర్చుల నిమిత్తం 2వేల రూపాయలను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం కార్యదర్శి పి.పెంచలయ్య, కోశాధికారి వై.బ్రహ్మయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలికల పట్ల పటిష్ట బద్రత కల్పించాలి



వేంపల్లె మేజర్ న్యూస్ : పదోతరగతి పరీక్షలకు హజరు అవుతున్న విద్యార్థినుల పట్ల పోలీసులు, విద్యా శాఖ అధికారులు పటిష్ట బద్రత కల్పించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, జిల్లా కోఆర్డి నేటర్ దాదాపీర్ పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 17వ తేది నుండి పదోతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారం భం అవుతుండడంతో ఆకతాయిలు కూడ ఎక్కువ అవుతారని చెప్పారు. విద్యార్థినులు పరీక్ష కేంద్రాలకు హజరు అయ్యే సమయంలో మోటర్ బైకుల రైసింగ్, సైలెన్సర్ సౌండ్ పొల్యూషన్ తో ఒక్కోక బైకులో నలుగురు ఎక్కి బాలికల పట్ల అకతాయి చేష్టలు చేసే అవకాశం ఉందని చెప్పారు. ముందు జాగ్రత్త చర్యగా పరీక్షలు పూర్తి అయిన సమయంలో పోలీసులు నిఘా పెట్టాలని కోరారు. తల్లిదండ్రులు కూడ తమ పిల్లలను పరీక్ష కేంద్రాలకు పిలుచుకొని వచ్చి జాగ్రత్తగా మళ్లీ ఇంటికి పిలుచుకొని వెళ్లాలని కోరారు. పరీక్షలు కూడ ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆకతాయి చేష్టలు చేసే వారి పట్ల కూడ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు పీరు బాష, గౌస్ పాల్గొన్నారు.

## 18న ధర్నా జయప్రదం చేయండి

### పెన్షనర్స్ అసోసియేషన్ కడప జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి పిలుపు



కడప సిటీ మేజర్ న్యూస్ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఈపీఎస్ పెన్షనర్ లకు కనీస పెన్షన్ రూ. 9000 ఇవ్వాలని కడప పిఎఫ్ ఆఫీసు ఎదుట ఈనెల 18వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నట్లు పెన్షనర్స్ అసోసియేషన్ కడప జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఆదివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇపీఎస్ పెన్షనర్లకు పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆయన తెలిపారు. ఇవాళ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు పోటీపడి అన్ని వర్గాల ప్రజలపై భారాలు మోపుతున్నారని నిత్యా సర వస్తువులు ధరలు మొదలుకొని గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో ఈపీఎస్ పెన్షనర్స్‌కు వెయ్యి రూపాయలు పెన్షన్ ఇస్తే ఏ రకంగా బతుకుతారని, ధరలు పెంచిన ప్రభుత్వం పెన్షన్ పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆరు నెలలకు ఒకసారి డిఎ చెల్లించాలని, కనీస పెన్షన్ రూ. 9000 ఇవ్వాలని, పెన్షనర్ దారులకు ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నా యని ఈఎస్ఐ ద్వారా వైద్య సౌకర్యం కల్పించాలని, పెన్షనర్స్ సమస్యలపై గతంలో హై పవర్ కమిటీ వేశారని దానిని బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షనర్స్ సమస్యలపై రానున్న రోజుల్లో ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 18వ తేదీన జరిగే కడప పిఎఫ్ ఆఫీసు ఎదుట ధర్నాకు జిల్లాలోని పెన్షనర్స్ అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## ముగిసిన కోట పోలేరమ్మ తిరుణాల



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణం రంపాడు రోడ్డులో ఉన్న కోట పోలేరమ్మ జాతర గత మూడు రోజుల నుండి ఘనంగా జరిగింది. చివరి రోజైన ఆదివారం జాతర వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరము పోలేరమ్మ జాతర ఆనవాయితీగా సాంప్రదాయబద్ధంగా ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్నారు. తంబాబావి వీధి, రామాయణపు వీధి, మూల వీధి, బెస్త వీధి, కాపు వీధి తదితర వీధుల నుండి బోనాలను మేళ తాళాలతో, డప్పులతో, డీజే లతో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. వివిధ రకాలుగా అమ్మవారికి కానుకలను సమర్పించి తమ మొక్కుబళ్లను తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు ఎక్కువ స్థాయిలో పాల్గొన్నారు. జాతర సందర్భంగా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు పోలేరమ్మ గుడి వద్ద మరియు ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

కమలాపురం మేజర్ న్యూస్ అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధుడికి అంత్యక్రియలు ఎర్రగుంట్ల మండలం, తిప్పలూరు గ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో అనాథ ఆశ్రమంలో ఉంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. ఈ వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు డాక్టర్ ఎన్ విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం మరియు అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాథగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని అన్నారు, ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొంటూ మానవత్వం కలిగిన మాకు దైవానుగ్రహంతోనే కార్యక్రమాలన్నీ ట్రస్ట్ ద్వారా చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సురేంద్ర, బట్టల పుల్లయ్య ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..






# కాంగ్రెస్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కడప కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి సూచనలు మేరకు పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు టీ.కె. అఫ్జల్ ఖాన్, కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య పాల్గొని, పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పుష్ప గుచ్ఛం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటులో పొట్టి శ్రీరాములుచేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు. ఆయన జీవితం, ప్రజా హితానికి అంకితమై సాగిందని, అందరూ ఆయన ఆదర్శాలను అనుసరించాలన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షురాలు పీ.డి. సంజయ్ కాంత్, గౌరీదేవి, ఓబీసీ జిల్లా చైర్మన్ చిన్నకుల్లాయప్ప, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, జహూర్, శీలం గంగయ్య, దినకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి విద్యార్థులకు అమృత హస్తం

జమ్మలమడుగు మేజర్ న్యూస్ :పది నెలల కష్టం, పది పరీక్షలలో పదిలమైన ఫలితం సాధించుటకై సమాయత్తమవుతున్న విద్యార్థులకు మోరగుడి గ్రామం 'అమృత హస్తం సేవా సంఘం' వారు ఆపన్న హస్తం అందిస్తున్నారు. సోమవారం నుండి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని మైలవరం మండలం, వేపరాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వారు పరీక్షా కిట్లను అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య తెలియజేశారు. సంస్థ వ్యవస్థాపకులు ఎన్నారై మోయునుద్దీన్ (యూఎస్ఏ) సూచనలతో సభ్యులు నాగభూషణం, శ్రీనివాసులు కిట్లను విద్యార్థులకు ప్రధానం చేస్తూ అందరు విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఒక్కో కిట్ విలువ 65 రూపాయలతో ఒక ప్యాడ్, రెండు పెన్నులు, స్కేలు, పెన్సిల్, ఎరేజర్, షార్ప్నర్ కలిసి 73 మంది విద్యార్థులకు అందజేయబడినవి. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు నరసింహులు పాఠశాలలో సమర్థవంతంగా నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను, పచ్చదనం- పరిశుభ్రత, విద్యార్థులలో విలువల అభివృద్ధి, శీల నిర్మాణం, క్షేత్ర పర్యటనల ద్వారా బోధన, మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన సదస్సులు, ర్యాలీలు వంటి కార్యక్రమాలను అభినందిస్తూ ఈ పాఠశాల విద్యార్థులకు సహాయం అందించాలని మొయినుద్దీన్ నిర్ణయించారని సంఘం సభ్యులు నాగభూషణం ప్రసంగిస్తూ తెలియజేశారు. మరో




సభ్యులు శ్రీనివాసులు ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను మోరగుడి, దొమ్మర నంద్యాల పాఠశాలలతో పాటు వేపరాల పాఠశాల విద్యార్థులకు కూడా అందజేస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థులకు ఇంతటి సహాయాన్ని అందిస్తున్న అమృత హస్తం సేవా సంఘం వారికి ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.


# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ స్థానిక బద్వేల్ పట్టణంలో ఆదివారం ఉదయం ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరన నిరాహారా దీక్ష చేపట్టి రాష్ట్ర అవతరణకు కృషిచేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ వైభవ్ ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు, ఆవోప కమిటీ అధ్యక్షు లు నూకల రెడ్డయ్య, శ్రీ ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ మహిళా మండలి ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, సెక్రటరీ గంగిశెట్టి ధనలక్ష్మి, సెక్రటరీ సి,వి నాగేశ్వరరావు వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య, సెక్రటరీ బచ్చు వెంకట సందీప్ వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి సెక్రటరీ తులసి వసుంధర, ఉరిమి పద్మావతి తోపాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమరజీవి కాంశ్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం పలువురికి మజ్జిగ వితరణ బిస్కెట్లు పంపిణీ లడ్డు వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.


# రక్తదానంలోనూ మహిళలు ముందంజ : డాక్టర్ తేజస్వి

మదర్ తెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలారం నగర పంచాయతీ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గవర్నమెంట్ హాస్పిటల్ నందు స్వర్గీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోగపార్వతమ్మ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని అతిథులు డాక్టర్ తేజస్వి, ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ బ్లడ్ బ్యాంక్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.. డాక్టర్ తేజస్వి మాట్లాడుతూ ఈ వేసవికాలంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం.. కడప జిల్లాలో రక్తనిధి కేంద్రం లో రక్త నిల్వలు లేక చాలా మంది గర్భవతులు అత్యవసర శస్త్రచికిత్స మరియు ప్రమాద రోగులకు ముఖ్యంగా తలసేమియా మరియు సికిల్ సెల్ అనీమియా రోగులకు చాలా ఇబ్బంది పరిస్థితి నెలకొని వుంది.ఇలాంటి రక్తదాన శిబిరాలు ఈ వేసవి కాలంలో మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం స్వర్గీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా అలాగే ఈ వేసవికాలంలో రక్త కొరత నిల్వలు చాలా తక్కువ ఉన్నాయని ఉద్దేశంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని రక్తదాన శిబిరానికి మహిళలు సైతం రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు.. అలాగే యువకులు చాలామంది బ్లడ్ ఇవ్వడానికి వెనుకంజా




వేస్తున్నారు..బ్లడ్ బ్యాంక్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ప్రమాదాల బారిన పడుతున్న వారిని ఎందరో మనం చూస్తున్నాం. అటువంటి వారికి సరైన సమయంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోయిన వారు ఎందరో అలాంటి ప్రమాదాల బారిన మనవాళ్లే పడితే ఏంటి పరిస్థితి ఒక్కసారి ఈ విషయం యువత ఆలోచించి రక్తదానం చేయడానికి ముందుకు కావాలన్నా ఈ కార్యక్రమంలో 15 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీకాంత్ తరుణ్,జిలాని భాష బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రమణ వాహీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు





పులివెందుల మేజర్ న్యూస్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం నందు పూలంగాల సర్కిల్ లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు కి పూలమాలలు వేసి పొట్టి శ్రీరాములు అమరహే మనసారా మరొకసారి ఆయన తలుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం గుప్త మెడికల్ స్టోర్ దగ్గర వాసవి క్లబ్ మరియు ఆవోపా సంఘము వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేసు శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షుడు రొట్టెల వినోద్ కుమార్, సెక్రటరీ మిట్ట మహేశ్వర్ గుప్త, ట్రెజరర్ మెంటా హరికిషన్ ఈ కార్యక్రమాన్ని నడిపించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు మేడా సాయిబాబా, మేడా రమణయ్య , మహిళా మండలి అధ్యక్షురాలు మేడా సుబ్బా రత్నమ్మ, మేడా సునంద వాసవి క్లబ్ పూర్వాధ్యక్షులు, మాలేపాటి విజయ్ కుమార్, పబ్బతి దక్షిణామూర్తి ,ఎం పద్మనాభయ్య , డి జె సి ఎస్ దినేష్ కుమార్, వాసవి క్లబ్ ఆర్ సి దిండుకుర్తి నాగభూషణం, జెడ్ సి సగళా మహేంద్ర బాబులి మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, ఆవోప సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో వైసిపి నాయకులు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ పరిధి లోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి మేనకోడలు వనిత కార్తీక్ రెడ్డి ల వివాహానికి మునిసిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి వైకాపా నాయకులు హాజరయ్యారు ఈ కార్యక్రమాల్లో భాగంగా నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ , మాజీ డైరెక్టర్ హాల్



గంగాధర్ రెడ్డి, జేసీయస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ కార్యాలయాన్ని తరలిస్తే ఉద్యమం: ఏఐఎస్ఎఫ్

జమ్మలమడుగు మేజర్ న్యూస్ :అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసు ను అధికారులు ప్రొద్దుటూరు పట్టణానికి తరలించాలనుకోవడం సిగ్గుచేటని ఏఐఎస్ఎఫ్ జమ్మలమడుగు అధ్యక్ష కార్యదర్శులు అరవింద్ లీలా కృష్ణా ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎస్వీ జూనియర్ కళాశాల యందు ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్న ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసును ప్రొద్దుటూరుకు తరలించి ఇక్కడ పర్యవేక్షణ లోపం వల్ల విద్యార్థులఆత్మహత్యలకు హాస్టల్స్ నిలయంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అక్షయ మృతి మరువకముందే అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసు తరలించాలనుకోవడం దిక్కుమాలిన చర్యగా పరిగణిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పొద్దుటూరుకు తరలిపోయిన ఎస్సీ అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసు తిరిగి తీసుకురావాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం చొరవ చూపాలని వారు అన్నారు. శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి ఎస్సీ బీసీ వెల్ఫేర్ ఆఫీసును ఇక్కడే





ఉండేటట్లు చర్యలు చేపట్టాలని వారు కోరారు. త్వరలో ఎమ్మెల్యే నీ మరియు భూపేష్ సుబ్బరామిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో పవన్, జగన్, ఆదిత్య,వాసు,షమీ, నాని, దివాకర్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలకు రాకపోతే జగన్ రాజీనామా చేయాలి

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి శాసనసభకు రావడం ఇష్టం లేకపోతే పులివెందుల శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలోని రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లోని సమస్యలను, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటాడని 60 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో ప్రజలు జగన్ ను గెలిపించారని అయితే జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకుండా భీష్మించుకొని కూర్చోవడం కరెక్ట్ కాదన్నారు. ఎన్నికల్లో 11 సీట్లు వచ్చాయని జనాలను గాలికి వదిలేయడం శోచనీయం అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో వేంపల్లె పట్టణంలో త్రాగునీటి సమస్య, రోడ్లు అస్తవ్యస్తంగా తయారు కావడం జరిగిందని చెప్పారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఆగిపోయినట్లు చెప్పారు. ఇవన్నీ మాజీ సిఎంగా జగన్ రెడ్డి అసెంబ్లీలో చర్చిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తారని చెప్పారు. వాటి పట్ల దృష్టి పెట్టడం లేదన్నారు. వేంపల్లె పంచాయతీ ఈవో అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. దీంతో గ్రామపంచాయతీ నిధులను గోల్ మాల్ అయినట్లు చెప్పారు. ప్రజలు కూడ వీటన్నిటినీ గమనించాలని కోరారు. వేంపల్లె పంచాయితీలో పని చేసిన కార్యదర్శులు బాధ్యతరహితంగా వ్యవహరించారని విమర్శిం చారు. జగన్ మోహన్ రెడ్డి సమీప బంధువు రవి శంకర్ రెడ్డి 52 లక్షలు ఎత్తుకెళ్లిన మాట వాస్తవం కాదా అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. తాజాగా సస్పెండ్ అయిన ఈఓ సుబ్బారెడ్డి రూ 1కోటి 88 లక్షలు మింగేశాడని చెప్పారు. ప్రజలు కట్టిన పన్నులను తమ అకౌంట్లలో వేసుకొని ఆస్తులు పెంచుకోవడం శోచనీయం అన్నారు. ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ఏడాదిగా గ్రామ పంచాయతీ సమావేశం నిర్వహించకుండా వ్యవస్థను నాశనం చేశారని చెప్పారు. 3 గ్రామ పంచాయతీ సమావేశాలకు హాజరుకక పోతే సర్పంచ్, వార్డు సభ్యులు సభ్యత్వం రద్దు అవ్వాలని కాని వేంపల్లె పంచాయతీలో విరుద్ధంగా జరుగుతున్నట్లు చెప్పారు. సర్పంచ్ రాజీనామా చేయకుండా కనీసం ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇన్ ఛార్జ్ గా శ్రీనివాసులు కొనసాగడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. రెండు రోజుల్లో సమర్థవంతమైన పంచాయతీ కార్యదర్శిని నియమించి ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రతి వీధికి త్రాగునీటిని అందిస్తామని తెలిపారు. పారిశుధ్య పనులను కూడ చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని చెప్పారు. సమావేశంలో డివి సుబ్బా రెడ్డి, మాజీ ఎంపిటిసి జివిరమణ, జయచంద్రారెడ్డి, వేమి రెడ్డి కృష్ణా రెడ్డి, పోతిరెడ్డి శివ, కావలి భాను కిరణ్ టిడిపి నేతలు పాల్గొన్నారు.



# అనంతరామస్వామి గ్రామోత్సవంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ అనంతరామస్వామి గ్రామోత్సవంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఈరోజు ఉదయం బద్వేల్ పట్టణంలోని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో18వ వార్డు త్యాగరాజ కాలనీలో అనంత రామాలయంలో ప్రతిష్టించే రాముడి విగ్రహము సీతమ్మ విగ్రహము లక్ష్మణస్వామి ఆంజనేయస్వామి విగ్రహము దేవస్థానం ఎదురుగా ప్రతిష్టించే పోలేరమ్మ విగ్రహాల గ్రామోత్సవ ఊరేగింపులో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధ పాల్గొన్నారు ఈ సందర్భంగా అవార్డు ఇంచార్జ్ మాచుపల్లి రజనీకాంత్ మాట్లాడుతూ దేవస్థానం విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో కళాకారులు కోలాటం మరియు నృత్య ప్రదర్శన అంగరంగ వైభవంగా నిర్వహించి నట్లు తెలిపారు రేపు ఉదయం తెల్లవారు జామున నాలుగు గంటలకు ఈరోజు గ్రామోత్సవం నిర్వహిస్తున్న విగ్రహాలతో పాటు శీతల యంత్ర స్థాపన త్యాగరాజస్వామి విగ్రహాలను ప్రతిష్ట చేస్తామని వారికి తెలిపారు ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ముందుగా బ్రహ్మశ్రీ కనుమల్ల సత్యనారాయణ శర్మ స్వామి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు లక్ష్మీ గణపతి హెూమము సుదర్శన హెూమము రుద్ర స్వాహా హెూమము వాస్తు హెూమము చండీ హెూమము శాంతి హెూమం తదితర హెూమా లను నిన్నటి నుంచి ప్రారంభించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బూతు లెవెల్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఈగ యద్దారెడ్డి బద్వేల్ మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి వార్డు ఇన్చార్జ్ పుత్త శ్రీరాములు కౌన్సిలర్ మాచుపల్లి వెంకట సుబ్బమ్మ బద్వేల్ మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు వంకెల పోల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు దేవస్థానం కమిటీ సభ్యులు పార్టీ అభిమానులు కార్యకర్తలు వార్డు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం..!

## బద్వేల్ ఆర్టీసీ డిఎం. నిరంజన్



బద్వేల్ డివిజన్ పరిధిలోని పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఏపీఎస్ఆర్టీసీ నిర్వహిస్తున్న బస్సులనందు ఉచిత సౌకర్యం కల్పిస్తున్నామని ఆర్టీసీ డిఎం నిరంజన్ తెలిపారు. ఈ అవకాశాన్నిబద్వేలు పోరుమామిళ్ల కలసపాడు బి కోడూరు కాశి నాయన అట్లూరు బిమఠం చుట్టూ పరిసర ప్రాంతాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యా ర్థులు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఆయన తెలిపారు. రేపటి నుండి ప్రారంభం కాబోయే పరీక్షల సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ,బద్వేలు డిపో నందు పనిచేయు డ్రైవర్లు మరియు కండక్టర్లకు తెలియజేయడం ఏమనగా 17.3 .2025 సోమ వారం నుండి 31 3 .2025 వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా పదవ తరగతి విద్యార్థు లకు బస్సు పాసు లేకపోయినప్పటికీ వారి నివాస స్థలము నుండి ఎగ్జామ్స్ సెంటర్ వరకు హాల్ టికెట్ పై ఉచితముగా తీసుకువెళ్లాలని ఆర్టీసీ డిఎం సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులు పల్లె వెలుగు మరియు అల్ట్రాపల్లి వెలుగు సర్వీసులందు పదవ తరగతి పరీక్షలు జరిగేంత వరకు ఉచితంగా అనుమతించ వలెను ఆయన ఆర్టీసీ సిబ్బందికి తెలిపారు. .10వ తరగతి పరీక్షలు జరుగుచున్నందున ఆర్టీసీ కండక్టర్లు డ్రైవర్లు అందరు సమయపాలన పాటించి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా మెరుగైన సర్వీసఅందించవలయునని తెలియ జేయడ మైనది. పరీక్ష సమయాలలో విద్యార్థుల పట్ల సిబ్బంది ఎలాంటి దురుసుగా ప్రవర్తించకుండా వారి వారి పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయంలో చేరెందుకు కృషి చేయాలని సిబ్బందిని కోరారు.

# 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

## పరీక్ష హాలులోకి చిరునవ్వుతో వెళ్ళండి



పులివెందుల మేజర్ న్యూస్ నేడు 10వ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులు పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేయబడ్డాయని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడిలకులోను కాకుండా ప్రశాం తంగా పరీక్ష హాలు లోకి చిరునవ్వుతో వెళ్లి విద్యార్థులు ఎటువంటి అవకతవకలకు పాల్పడ కుండా పరీక్షలను చిత్తశుద్ధితో రాసి పాఠశాలకు ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకుమంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ ప్రతి ఒక్క 10వ తరగతి విద్యార్థి పరీక్ష సమయాల్లో పాటించ వలసిన నియమాలను తెలతెలియ చేస్తూ, ప్రతి రోజు రాత్రిపూట 10 గంటల దాక చదవడం, తెల్లవారు ఝామున 4.30 లకు నిద్ర లేవడం, మనసులో ఆందోళన లేక ప్రశాంతం గా ఉండడం, ఎట్టి పరిస్థితులలోను రాత్రి పూట నిద్రాభంగం కానీ ఇవ్వకుండా ఉండడం, ఉదయం 4.30, 6.30 వరకూ చదవండి. మధ్యలో కాస్త ఎక్సర్సైజ్ (యోగ, ధ్యానం) చేయడం, అరగంట విశ్రాంతి తీసుకోవడం, అరగంట కాల కృత్యాలకు, స్నానానికి కేటా యించడం, తర్వాత పుస్తకం మెయిన్ పాయింట్మెయి చదవడం, పౌష్టికాహారం లైట్ గా తీసు కోవడం, ఉదయం 8.30 కల్లా దూరం వారు, 8.45 కల్లా దగ్గర వారు పరీక్షకు బయలు దేరండి. 8:30 నుండి తొమ్మిదిన్నర వరకు గంట సేపు ఎవరితో అనవసరంగా మాట్లాడకుండా ఉండడం,. 8.50 కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవడం, తోటి విద్యార్థులతో అనవసరమైన మాటలు మాట్లాడకుండా ఉండడం, ప్రశాంతంగా పరీక్ష హాలు లోకి చిరునవ్వు తో వెళ్లడం, ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్ చెప్పే సూచనలు గమనించడం, ప్రశ్నా పత్రం క్షుణ్ణంగా చదవ డం, బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా వ్రాసుకోవాలి, తప్పులు, కొట్టివేతలు లేకుండా వ్రాసు కోవాలి, రాసేటప్పుడు,ప్రశ్న నెంబరు,సెక్షన్ రాయాలి, జవాబు అవ్వగానే గీత కొట్టండి. మరొక ప్రశ్నకు ఉపక్రమించండి. ముందు అన్ని తెలిసిన ప్రశ్నలు తప్పులు లేకుండా వ్రావ్రాయాలి, చివరకు,తెలియని ప్రశ్నలు , ఛాయస్ ట్రై చెయ్యాలి. గుర్తు రాకపోతే చిరునవ్వుతో మూడుసార్లు ఊపిరి పూర్తిగా పీల్చుకొని వదలండి స్ట్రెస్ మొత్తం వెళ్ళి పోతుంది మర్చిపోయిన విషయాలు గుర్తొస్తాయి. చివరి 15 నిముషాలు వ్రాసిన పేపర్ ని ఒకసారి పరిశీలించండి. తప్పులు, ప్రశ్న నెంబర్లు సరి చూడండి, మ్యాప్ గ్రాఫ్ బుక్లెట్ తర్వాత దారం తో కట్టండి., ముందు తెలిసినవి వ్రాసి, చివరగా ఆలోచించి అసలు ఏది వదలకుండా పూర్తి చేయండి. వార్నింగ్ బెల్ కొట్టినా లేవకండి. అన్ని పరిశీలించాక తృప్తిగా బయటకు రండి, జరిగిన పరీక్షలలో పొరబాటున ఏదైనా తప్పు రాస్తే దానినే పట్టుకుని వేళ్ళాడకండి. . నేరుగా ఇంటికి వెళ్లి లంచ్ చేసి,ఒక గంట నిద్రించండి, తరువాత రెండు గంటల వ్యవధిలో మధ్య మధ్య లో 15 నిముషాలు గ్యాప్ ఇస్తూ చదవండి,. బొమ్మలు, గ్రాఫ్ పేపర్ మీద పెన్సిల్, మ్యాప్ పెన్ తో గుర్తించండి, బుద్ధిమం తులుగా ఉండండి. కాపీ అనే ఆలోచన మనసులోకి రానీయకండి, చక్కని జయాన్ని అందుకుని – అమ్మ, నాన్న, మీ ఉపాధ్యాయుల ఆకాంక్షలను నెరవేర్చండి. జయం మీదే, విజయం మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే. ఆల్ ది బెస్ట్

# ప్రశాంత వాతావరణంలో 'పది' పరీక్షలు


## జిల్లా విద్యాశాఖ అధికారి డా॥ షంషుద్దీన్



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో అధికారులను నియమించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి సంశుద్దిన్ తెలిపారు అదేవిధంగా జిల్లా కార్యాలయంలో హెల్ప్ లైన్ కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని మొబైల్ నెంబర 7093526499. 9505810113 దీనిని విద్యార్థులు, ఉపాధ్యాయులు కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. జిల్లా పరిశీల కులుగా రాజధాని కేంద్రం నుండి ప్రభుత్వ టెక్స్ బుక్స్ డైరెక్టర్ మధుసూదన్ రావును నియమించారని వారు ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులతో చర్చించి వారి విధి విధానాలను తెలియ జేసి జిల్లాలో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చాలని అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు

# ఒత్తిడికి లోను కావద్దు ... ప్రశాంతంగా పరీక్షలు రాయండి

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా నేడు నిర్వ హిస్తున్న పదవతరగతి పరీక్షలకు విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతా వరణంలో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధిం చాలని ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పరీక్షలు అంటే విద్యా ర్థులు భయపడవద్దని ఉపాధ్యాయుల సూచనలు పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని, విద్యార్థులు పరీక్షలు రాసే ముందు ఆరోగ్య నియమాలు తప్పకుండా పాటించాలని, పరీక్ష కేంద్రాలలో ప్రశ్న పత్రాలలో ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా చూసు కోవాలని సూచనలు సలహాలు అందిస్తూ పదవ తరగతి విద్యార్థులకు మరోసారి ఆల్ ది బెస్ట్ తెలిపారు

# పది విద్యార్థులకు శుభాకాంక్షలు


### అఖిలభారత రెడ్డి సంఘం నాయకులు



**చాపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరిక్షలను విద్యార్థిని, విద్యార్థులు నిర్భయంగా ఏలాంటి భయం లేకుండా రాయాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు నారు పల్లె జగన్ మోహన్ రెడ్డి, మురుకూటి రామ భూపాల్ రెడ్డి, పొన్నపురెడ్డి శకుంతలారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం వారు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడులకులోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కోరుతూ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.విద్యార్థిని, విద్యార్థులు మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలని, ఆందోళన చెందరాదని సూచించారు. చదివిన దానిని మననం చేసుకుంటూ పరీక్ష కేంద్రానికి సమయానికి ముందుగా చేరుకుంటే ఇబ్బందులు ఉండవన్నారు. తొందర పడకుండా ఆలోచనతో ప్రశ్నపత్రాన్ని చదువుకొని జవాబులను రాయాలని సూచించారు. ప్రతిరోజు పరీక్ష సమయం కంటే అరగంట ముందు పరీక్ష సెంటర్‌కు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. పరీక్ష రోజులు మంచి ఆహారం తీసుకుంటూ వేసవి వేడిని తట్టుకొని డీహైడ్రేషన్ కి లోను కాకుండా ఆరోగ్యంగా పరీక్షలు రాసి విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు భయపడకుండా పది పరీక్షలు రాయాలి

### పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాటుచేసిన అధికారులు



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలో సుమారు 359 మంది విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యారు. వీరికి మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల ,బాలికల ఉన్నత పాఠశాల ను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశామన్నారు. బాలికోన్నత పాఠశాలలో 201, బాలుర ఉన్నత పాఠశాలలో 158 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి ఎస్. మస్తాన్వలి తెలిపారు. శనివారం స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షల సమయంలో విద్యార్థులు భయపడవలసిన అవసరం లేదని అన్నారు. పరీక్షలు రాసేందుకు వెళ్లే విద్యార్థులు, పరీక్షా కేంద్రానికి అర్ధగంట ముందు చేరుకోవాలని చెప్పారు. ప్రశాంతమైన మనసుతో మంచిగా పరీక్షలు రాసి సత్ఫలితాలను పొందాలని, ఆయన అన్నారు. తద్వారా తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి, మంచి పేరు తీసుకుని వచ్చినవారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్, చిత్తా బాలిరెడ్డి, జయమ్మ దంపతులు, పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ప్రభావతి, పదవ తరగతి విద్య బోధకులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీటీవీ నిఘాలో పదో తరగతి పరీక్షలు తరగతి పరీక్షలు




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప పోలీసు వారి తరఫున 10వ తరగతి పరీక్షలు వ్రాయిచున్న విద్యార్థికి, విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కడప జిల్లా యందు 10వ తరగతి పరీక్షలు మార్చి 17 నుండి జరుగుతున్నందున ప్రతి ఒక్క విద్యార్థికి, విద్యార్థినికి మరియు వారి యొక్క తల్లిదండ్రులకు తెలియపరచడం ఏమనగా పరీక్ష జరుగు కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలలో ఉన్నది పరీక్ష కేంద్ర వద్ద పోలీస్ బందోబస్త్ పటిష్టంగా వుంది మరియు సిట్టింగ్ అండ్ ఫ్లయింగ్ స్క్వాడ్ లు కూడా ఉన్నందున అంతేకాక ప్రతి పరీక్ష కేంద్రం మరియు కడప టౌన్ నందుసీసీ కెమెరాల నిఘాలో వున్నది కావున పరీక్ష కేంద్రం వద్ద ఎవరైనా గుమి కూడి వుండినా పరీక్ష హాల్ వద్ద కాపీలు వేసిన, కాఫీలు వేయడానికి ప్రయత్నించినా వ్రాయిచున్న విద్యార్థికి, విద్యార్థినికి కూడా ఇబ్బంది కలుగుతుంది కావున అలా ఎవరైనా పరీక్ష కేంద్రం కాపీలు వేసిన, కాఫీలు వేయడానికి ప్రయత్నించినా చేసిన యెడల వారిపైన తగు చట్టబద్ధమైన చర్యలు తీసుకోబడును

# పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం - ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు



**కడప - మేజర్‌న్యూస్ :** సమాజం కోసం జన్మించిన వారిలో పొట్టి శ్రీరాములు అగ్రగణ్యుడు అని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ కొనియాడారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 124 వ జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఎంతగానో కృషి చేసారన్నారు. మహాత్మాగాంధీ భోదించిన సత్యం, అహింసకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడన్నారు. గాంధీజీ మార్గదర్శకంలో పని చేసేందుకై సబర్మతి ఆశ్రమానికి చేరి, ఆశ్రమ బాధ్యతలు నిర్వహించి, స్వాతంత్రోద్యమంలో పాల్గొని, పలుమార్లు జైలుకు వెళ్ళిన గాంధేయవాదన్నారు. మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు వారి కష్టాలపై చలించి, భాషా ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి, ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అమరులు అయ్యారన్నారు. పొట్టి శ్రీరాములు మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆంధ్రుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని ప్రతి తెలుగు వారు గుర్తు పెట్టుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు గారిని స్ఫూర్తిగా తీసుకుని లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి. రమణయ్య, ఆర్.ఐ లు ఆనంద్, వీరేష్, టైటాస్, శివరాముడు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి అరెస్ట్

### ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసిన పోలీసులు.

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ళ పట్టణంలోని పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మద్యం సేవించి వాహనాలు నడుపుతున వ్యక్తులను పోరుమామిళ్ల ఎస్సై.కొండారెడ్డి ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ దుర్గా మోహన్ రెడ్డి వారిని బ్రీత్ అనలైజర్ తో తనిఖీ చేయడం జరిగింది. వారిలో మల్లెపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య మద్యం సేవించినట్లు నిర్ధారించి అతని అరెస్టు చేసి, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప, మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు. డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని డిఆర్వో ఒక ప్రకటనలో తెలిపారు.

# కడపలో మాజీ సైనికుల ర్యాలీ

### మన మాజీ సైనికులు మరియు వీర నారీలకు నివాళి

**కడప, మేజర్‌న్యూస్:** తెలంగాణ మరియు ఆంధ్ర సబ్ ఏరియా ప్రధాన కార్యాలయం ఆధ్వర్యంలో కడప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మాజీ సైనికుల ర్యాలీకి కడపకు చెందిన మాజీ సైనికులు వీర నారీలు బాగా సభ్యత్వం పొందారు. దాదాపు 2000 మంది మరియు వారిపై ఆధారపడిన వారు ఈ ర్యాలీకి హాజరయ్యారు. జనరల్ ఆఫీసర్ కమాండింగ్, మేజర్ జనరల్ అజయ్ మిశ్రా %జూవీ%ను ఉద్దేశించి ప్రసంగించారు, తరువాత ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది, ఇది చాలా కాలం తర్వాత ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్నందున సమావేశానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సహాయాన్ని అందించింది. ఈ కార్యక్రమం మన వీర నారీలు మరియు మాజీ సైనికులను సత్కరించడానికి అంకితం చేయబడింది. 10 మంది వీర నారీలను సత్కరించారు మరియు 15 మందిలకు వీల్‌చైర్లు మరియు వాకింగ్ స్టిక్‌లను అందించారు. ఒక మోడిఫైడ్ స్కూటర్‌ను వికలాంగుడైన కి బహుమతిగా ఇచ్చారు. అన్ని వస్తువులను చొరవ కింద అందించింది. తాజా విధానాలు మరియు సంక్షేమ పథకాల గురించి కల్నల్ వెటరన్స్, డైరెక్టర్ హాస్పిటల్స్, డైరెక్టర్, డైరెక్టర్ రాజ్య సైనిక్ బోర్డ్ ద్వారా నవీకరణ ఇవ్వబడింది. 57 ఉద్యోగ అవకాశాలను అందించింది మరియు తదనుగుణంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసింది. అదనంగా, క్యాన్సర్, దంత మరియు కంటికి ఉచిత చెకప్ అందించే వేదిక వద్ద కోసం ఒక మెడికల్ క్యాంప్ నిర్వహించబడింది. కి ఉచిత ఔషధం కూడా పంపిణీ చేయబడింది. ఫిర్యాదులను త్వరగా పరిష్కరించే లక్ష్యంతో వివిధ రికార్డ్ కార్యాలయాలు, వెటరన్స్ సెల్, గుంటూరు, సికింద్రాబాద్ మరియు వివిధ బ్యాంకుల ఫిర్యాదు డెస్క్‌లు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. పాల్గొనేవారు అనుభవజ్ఞుల టోపీలు, బ్యాడ్జ్‌లు మరియు సూచన మరియు మార్గదర్శకత్వం కోసం హ్యాండ్‌బుక్ కూడా అందుకున్నారు.

రవాణా కోసం సంబంధిత మండలాల్లో బస్సు సేవలు అందించబడ్డాయి. హాజరైన వారందరికీ విలాసవంతమైన భోజనంతో ఈ కార్యక్రమం ముగిసింది. ర్యాలీ నిర్వహణకు బస్సులు మరియు వేదిక ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ మరియు జనసమూహ నిర్వహణకు పోలీసు సహాయం వంటి అన్ని రకాల సహాయాన్ని పౌర పరిపాలన అందించింది. పౌర పరిపాలన వేదిక వద్ద అగ్నిమాపక దళ సేవ మరియు అంబులెన్స్ సేవలను కూడా అందించింది. ఈ చొరవ తన మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమం పట్ల అచంచలమైన నిబద్ధతను ధృవీకరిస్తుంది.